
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



3 నంద్యాల

జిల్లా వార్తలు

గురువారం 2 మే 2024

పులుల సమాచారం పంపించాం


రేంజర్ శ్రీపతినాయుడు

రుద్రవరం, మే 1: నల్లమలలోని పులుల కదలికలపై ఏప్రిల్‌లో కెమెరా ట్రాప్‌ల ద్వారా నమోదైన సమాచారాన్ని డేటా ల్యాబ్‌కు పంపించామని రేంజర్ శ్రీపతినాయుడు బుధవారం తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు ఫారెస్టులోని 40 రోజుల పెద్ద పులుల డాటాను ల్యాబ్‌కు పంపించామని ఆయన వివరించారు.



ముస్లింలను దగా చేసిన జగన్

- కపట ప్రేమతో వంచన
- అనేక సంక్షేమ పథకాలు రద్దు
- హజ్ యాత్రికులకు అందని సబ్సిడీ సహకారం
- విదేశీ విద్యకు అందని తోడ్పాటు
- ఇమామ్, మౌజన్ గౌరవ వేతనాల చెల్లింపులో జాప్యం
- కార్పొరేషన్ల నుంచి సబ్సిడీ రుణాలు శూన్యం



ఆత్మకూరు,మే 1:

గత ఎన్నికల ముందు ముస్లిం మైనార్టీలకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి, వాళ్లను వంచింది, గంపగుత్తగా ఓట్లను పొంది వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. పనైపోయింది కాబట్టి ఇక హామీల ఊసే లేదు. అంతకుమించి గత టీడీపీ ముస్లిం మైనార్టీలకు ఇస్తుండిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేశారు. తన వాగ్దానాలతో అన్ని సామాజిక వర్గాలను దగా చేసినట్లు సీఎం జగన్ ముస్లింలకు తీవ్ర అన్యాయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. టీడీపీ ఏర్పడినప్పటి నుంచే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా మైనార్టీ కార్పొరేషన్‌ను ఏర్పాటు వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేసింది. ముస్లింలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేయడానికి వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసింది. ముస్లింలకు రిజర్వేషన్ల అంశాన్ని కూడా తెరపైకి తీసుకొచ్చింది. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనాకాలంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత సంక్షేమ పథకాలను రద్దు చేసి వివక్షను చాటుకుంటుంది. వక్ఫ్‌బోర్డు నిధులను కూడా దారి మళ్లించింది. మొత్తానికి ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో ముస్లింల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి.

ముస్లిం మైనార్టీల పురోభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించాలని రెండోసారి ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు వారికి రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. 2004లో అధికారంలోకి వస్తే ముస్లింలకు 3శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని సంకల్పించారు. ఇందుకు సంబంధించిన కసరత్తును పూర్తిచేశారు. ఆ సమయంలో టీడీపీ అధికారంలోకి రాలేదు. కాంగ్రెస్ పార్టీ హయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వైఎస్ రాజశేఖరరెడ్డి చట్టబద్ధత లేకుండానే ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను కల్పించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉంది. వైఎస్ఆర్ తమకు రిజర్వేషన్లు కల్పించారన్న భావనతో ముస్లింలు చాలా వరకు ఆయన్ను అభిమానించారు. వైఎస్సార్ మరణాంతరం జగన్‌పై అత్యధికంగా ముస్లింలు అభిమానాన్ని కొనసాగించారు. అయితే జగన్ వారిని అన్ని విధాలుగా దగా చేశారు.

హజ్‌యాత్రకు సబ్సిడీ తూచ్..!

హజ్‌యాత్రకు వెళ్లే ముస్లింలకు టీడీపీ హయంలో రూ.50వేలు సబ్సిడీ ఇచ్చేవారు. ఎన్నికలకు ముందు జగన్ తెల్లరేషన్ కార్డు ఉన్న హజ్ యాత్రికులకు రూ.60వేలు, మిగతా వారికి రూ.30వేలు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి విస్మరించారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను కూడా రద్దు చేశారు. పైగా విజయవాడ నుంచి విమానాన్ని అందుబాటులో ఉంచినప్పటికీ దీనివల్ల ఒక్కో యాత్రికుడిపై అదనంగా రూ.90వేల వరకు భారం పడింది. టీడీపీ ప్రభుత్వంలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులతో పాటు ఒక గైడ్‌ను పంపించేవారు. దీని కోసం మక్కాకు కనీసం ఓసారి వెళ్లిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులను నోటిఫికేషన్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసేవారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఈ నియామకాన్ని వదిలేసి తమ పార్టీ కార్యకర్తలను నియమించుకుందనే విమర్శలు ఉన్నాయి.

టీడీపీ, బీజేపీ పొత్తుపై దుష్ప్రచారం

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ పొత్తులపై అసత్య ప్రచారాలు చేసి లబ్ధిపొందేందుకు వైసీపీ కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. పలుచోట్ల ముస్లింలతో సమావేశాలను ఏర్పాటు చేయించి టీడీపీ, బీజేపీ పొత్తుపై విషాన్ని చిమ్ముతున్నారు.

టీడీపీలోనే ముస్లింలకు సముచిత స్థానం



ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా టీడీపీలోనే ముస్లింలకు సముచిత స్థానం కల్పించారు. ముస్లింల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అలాగే ముస్లింల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన వచ్చింది చంద్రబాబుకే. ఆయన చలువ వల్లే నేడు ముస్లింలు రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగ అవకాశాల్లో రాణించేందుకు అవకాశం ఏర్పడింది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీల సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా వక్ఫ్‌బోర్డు నిధులను దారి మళ్లించడంతో పాటు ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారు.

-నూర్‌బేగ్, ముస్లిం మైనార్టీ నాయకుడు, ఆత్మకూరు

టీడీపీ, బీజేపీ పొత్తుపై అసత్య ప్రచారాలను నమ్మకండి



టీడీపీ, బీజేపీ పొత్తుపై వైసీపీ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను ముస్లిం మైనార్టీ ప్రజలు నమ్మకండి. గతం అనేక పర్యాయాల్లో టీడీపీ, బీజేపీ పొత్తు కొనసాగిందని, ఏనాడు ముస్లింలకు అన్యాయం జరగలేదు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రచారం చేస్తున్నారు. ముస్లింలకు ద్రోహం చేసిన వైసీపీ బాగోతాన్ని ముస్లిం మైనార్టీలు గమనించారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

-షాబుద్దీన్, మైనార్టీ నాయకులు, ఆత్మకూరు

ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనాల చెల్లింపులో జాప్యం


మసీదుల్లో ఉండే ఇమామ్‌కు రూ.5వేలు, మౌజన్‌కు రూ.3వేల చొప్పున గత టీడీపీ ప్రభుత్వం ప్రతినెల గౌరవ వేతనాలను ప్రవేశపెట్టింది. గత ఎన్నికల సందర్భంగా జగన్ ఇమామ్‌లకు రూ.10వేలు, మౌజన్‌లకు రూ.5వేల వేతనం ఇస్తానని ప్రగల్భాలు పలికారు. అధికారంలోకి వచ్చాక ఆమాట మరచిపోయారు. నాలుగు ఏళ్ల పాటు ముస్లింలు వినతిపత్రాలు అందజేసినా వేతనాల పెంపు జోలికి వెళ్లలేదు. తప్పని పరిస్థితుల్లో ఏడాది నుంచి ఇమామ్, మోజన్‌లకు జీతాలను పెంచారు. అయితే సకాలంలో ఇవ్వడం లేదు. ఎన్నికల స్టంట్‌లో భాగంగా ఆరునెలల వేతనాలను రంజాన్ తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో వేశారు.



రంజాన్ తోఫా కిట్

సంక్షేమ పథకాలకు నీళ్లొదిలిన జగన్ సర్కార్

గత టీడీపీ పాలనలో ముస్లిందరికీ రంజాన్ తోఫా పేరిట కందిపప్పు, ఉప్పు, సేమియాలు, నెయ్యి, పసుపు, చక్కెర వంటి సరుకులను అందజేసేవారు. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసింది. గ్రామాల్లోని మసీదుల మరమ్మతులు, రంగులు, ఇతర ఏర్పాట్ల నిమిత్తం రూ.15వేలు, పట్టణాల్లోని మసీదులకు రూ.25వేల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరయ్యేవి. జగన్ ఈ సాయాన్ని రద్దు చేశారు. గతంలో ముస్లిం ఆడబిడ్డల చేయూతగా రూ.50వేలు ఇచ్చేవారు. వైసీపీ అ రూ.లక్ష సాయం అందజేస్తామని మభ్యపెట్టి అనేక కొర్రిలతో పథకాలను లబ్ధిదారులకు వర్తించకుండా ఆటంకాలు సృష్టించారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో చిరు వ్యాపారులకు ఉపాధి నిమిత్తం రూ.లక్ష నుంచి 3లక్షల వరకు సబ్సిడీ రుణాన్ని అందజేశారు. ఈ స్కీం ప్రకారం ఇళ్లు కట్టుకుని అక్కడే ఏదైనా దుకాణాన్ని ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని కల్పించారు. ఈ పథకానికి 100శాతం సబ్సిడీ ఉండేది. అలాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తత్కాల్ పథకం కింద వక్ఫ్‌బోర్డు నుంచి రూ.10వేలు ఇచ్చేవారు. వితంతులకు రూ.10వేల వరకు ప్రభుత్వ సాయాన్ని అందించేవారు. ముస్లిం మైనార్టీల విదేశీ విద్యకు రూ.15లక్షల సాయాన్ని అందించేవారు. ఈసొమ్మును రెండు విడతల్లో అందజేసేవారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పథకాన్ని రద్దు చేసింది. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయంలో కర్నూలులో 60ఎకరాల స్థలాన్ని కేటాయించి ఉర్దూ యూనివర్సిటీని స్థాపించారు. అయితే జగన్ సర్కార్ యూనివర్సిటీ అభివృద్ధి ముందుకు సాగలేదు. కడపలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం నిరూపయోగంగా మారింది. అలాగే ముస్లింల శ్మశానవాటికల ప్రహరీలు, ఇతర మౌలిక సదుపాయాలకు కూడా ప్రత్యేక నిధులు ఇవ్వకపోవడంతో గ్రామ పంచాయతీల, మున్సిపాలిటీల జనరల్ ఫండ్ నుంచి ఖర్చు చేసి వైసీపీ నాయకులు మైనార్టీలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. అలాగే షాదీఖానాల నిర్మాణాలకు ఎలాంటి నిధులను మంజూరు చేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆర్భాటంగా మైనార్టీ కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్, నూర్‌బాషా కార్పొరేషన్, సంచార ముస్లిం జాతుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసినప్పటికీ వాటి ద్వారా ఒక్కరికి కూడా సబ్సిడీ రుణాలను అందించిన దాఖలాల్లేవు. చివరికి కార్పొరేషన్ చైర్మన్‌లకు, డైరెక్టర్లకు కూర్చొనేందుకు కుర్చీలు కూడా లేని దుర్భర పరిస్థితుల్లో కార్యాలయాలు ఉన్నాయి.



ప్రతిభా పురస్కారాలకు

దరఖాస్తు చేసుకోండి

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 1: ఈ ఏడాది 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులు ప్రతిభ పురస్కారాల కోసం ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం గౌరవాధ్యక్షుడు కిష్టన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, ఎంకే రంగస్వామి తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన కురువ విద్యార్థులు తమ మార్కుల జాబితాను ఈ నెల 10వ తేదీలోగా 9032741194, 9440756199 నెంబర్లకు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న, బి. వెంకటేశ్వర్లు, కత్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో యువతి మృతి

చాగలమర్రి, మే 1: మండలంలోని పెద్దబోదనం గ్రామానికి చెందిన సంధ్య (24) వడదెబ్బ సోకి బుధవారం మృతి చెందింది. మేకలు తోలుకొని పొలానికి వెళ్లి తిరిగి వచ్చాక అస్వస్థతకు గురై సొమ్మసిల్లిపోయింది. వెంటనే కుటుంబసభ్యులు ఆళ్లగడ్డ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరారు.


సంధ్య (ఫైల్)


గాజులపల్లి పోలీస్ చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న కలెక్టర్

సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

మహానంది, మే 1: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టును బుధవారం నంద్యాల కలెక్టర్ కె. శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేసారు. మహానంది మండలం గాజులపల్లి సమీపంలోని చెక్ పోస్టును కలెక్టర్ తనిఖీ చేసి వాహనాలను నమోదు చేసే రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యంతో పాటు ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే అధికారులకు గాని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గాని వెంటనే సమాచారం అందించాలన్నారు. నిత్యం జాగ్రత్తగా ఉంటూ చెక్ పోస్టుల వద్ద సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. వీరి వెంట మండల డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

రారెత్తే ఎండలు

- 45 దాటిన ఉష్ణోగ్రతలు
- వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి
- ఖాళీగా రహదారులు, పర్యాటక కేంద్రాలు


నిర్మానుష్యంగా మారిన బెలుం గుహలు

కొలిమిగుండ్ల రూరల్, మే 1: జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గత రెండు రోజులుగా జిల్లాలోని అనేక మండలాల్లో 45 డిగ్రీలు దాటింది. కొలిమిగుండ్ల, బనగానపల్లె, అవుకు మండలాల్లో అత్యధికంగా 46 డిగ్రీలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం 9నుండే ఎండ నిప్పులు కక్కింది. సాయంత్రం 5 దాటిని సూర్య ప్రకోపం చల్లారలేదు. దీంతో నిత్యం రద్దీగా వుండే రహదారులు నిర్మానుష్యంగా మారిపోయాయి. ఆర్టీసీ బస్సులు, పర్యాటక కేంద్రాలు ఖాళీగా కనిపించాయి. బెలుంగుహల్లో పర్యాటకుల సందడి కానరావడం లేదు. సాధారణ రోజుల్లో రూ.30 నుండి 50వేల వరకు ప్రవేశ రుసుం ద్వారా ఆదాయం లభించే బెలుం గుహల్లో ప్రస్తుతం రూ.10 వేలకు మించడం లేదు. వచ్చే రెండు మూడు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల శాఖ సూచిస్తున్నది.

26న ప్రతిభా పురస్కారాలు

నంద్యాల (కల్చరల్), మే 1: కర్నూలు జిల్లా పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు భీమునిపల్లె వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని పద్మశాలీయ విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయిలో 10వతరగతిలో 540 మార్కులు, ఇంటర్ 900 మార్కులు పైగా సాధించిన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.10వేలు, రూ.7500, రూ.5వేలు, కన్సొలేషన్ బహుమతులుగా రూ.2వేలతో పాటు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు తమ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం మొదలైన వాటితో ఈనెల 15వ తేదీలోగా గాజుల శంకర్, గుద్దేటి వెంకటరామయ్య, గాజుల బ్రహ్మయ్య, మంగపతి, భద్రావతీభావనా రుషి దేవాలయంలోని ఆఫీసులో సంప్రదించాలని తెలిపారు.

వైసీపీ నాయకుడా.. మజాకా !

- ఆలయ మాన్యంలో మట్టి రోడ్డు
- నిర్లక్ష్యంలో దేవదాయశాఖ అధికారులు

రుద్రవరం, మే 1 : అధికారం ఉంటే ఏదైనా చేయవచ్చని వైసీపీ నాయకుడు నిరూపించాడు. అది దేవాలయ భూమి కావచ్చు. మరేదైనా కావచ్చు. చేయాలనుకున్న పని చేసేశాడు. రుద్రవరం మండలం శ్రీరంగాపురం గ్రామ పరిధిలో ఈశ్వర, ఆంజనేయ, రామస్వామి దేవాలయాలకు సర్వేనెం.529/2 ఎల్‌పీనెం. 929లో సుమారు 3 ఎకరాల మాన్యం ఉంది. దాని పక్కనే అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడి భూమి ఉంది. తన భూమిలోకి వెళ్లడానికి దేవాలయ భూమిలో మట్టి రోడ్డు వేశాడు. దేవదాయశాఖ అధికారులు మాత్రం దీన్ని పట్టించుకోలేదు. రెండు రోజుల క్రితం మట్టిరోడ్డు వేశాడని తెలిసి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.


ఆలయ భూమిలో వేసిన మట్టి రోడ్డు

ఎన్నికల తాయిలాలు!

- ఓటర్లకు మంత్రి బుగ్గన ప్యాకేజీల ఎర
- అసంతృప్తిదారులను చల్లార్చేందుకు నానా తంటాలు
- కుల సంఘాలపైనా తాయిలాలతో వల
- ప్రతికూల పరిస్థితులతో బుగ్గన ఉక్కిరి బిక్కిరి



డోన్, మే 1:

అసలే ఆర్థిక మంత్రి ఇలాఖా.. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గం ఐదేళ్ల పాటు పార్టీ కేడర్‌ను ఏమాత్రం పట్టించుకోని మంత్రి బుగ్గన.. ఎన్నికల వేళ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వైసీపీలో అసంతృప్తులతో రగిలిపోతుండటంతో.. ప్యాకేజీల తాయిలాలతో చల్లార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సమయం కావడంతో డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన పెద్ద ఎత్తున ప్రలోభాలకు పాల్పడుతున్నట్లు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోనే డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆర్థిక మంత్రి బుగ్గన పోటీ చేస్తున్న డోన్ అసెంబ్లీపై టీడీపీ అధినేత చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. టీడీపీ డోన్ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని పోటీలో నిలిపారు. దీంతో వైసీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఎదురుగాలి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.




● డబ్బులతో వల

డోన్ నియోజకవర్గంలో అధికార వైసీపీ విచ్చల విడిగా తాయిలాలను ఓటర్లకు ఆశగా చూపు తోంది. మంత్రి బుగ్గన తన అధికార బలాన్ని ఇష్టా రాజ్యంగా ప్రయోగిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు దగ్గర పడేకొద్ది మంత్రి బుగ్గన ప్యాకేజీ(డబ్బు)లతో వల వేస్తున్నట్లు రాజ కీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఆర్థిక మంత్రిగా ఉన్న బుగ్గన ఐదేళ్ల పాటు ఎక్కువ సమయం ఢిల్లీ, అమరావతి పర్యటనలకే కేటాయించారు. నియోజకవ ర్గంలో పార్టీ కేడర్‌ను అసలు పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో కీలక మంత్రిగా బుగ్గన ఉండటంతో పార్టీ కేడర్‌ను నోరు మెదపలేని పరిస్థితి ఉండేది. మంత్రి ఏం చెబితే.. అది పాటించి పార్టీ క్యాడర్ గప్‌చిప్‌గా ఉండాల్సి పరిస్థితులు కల్పించారు. ప్రస్తుత ఎన్ని కల సమయం కావడంతో మంత్రి బుగ్గనపై సొంత పార్టీ నేతలే గుర్రుగా ఉంటున్నారు. ఇప్పటికే కొందరు అసంతృప్తి నేతలు టీడీపీలో చేరారు. వైసీపీలో ఉన్న అసంతృప్తులు చేజారకుండా మంత్రి బుగ్గన భారీ ఎత్తున ప్యాకేజీలతో ఎరవేస్తు న్నట్లు విమర్శలున్నాయి. డోన్ నియోజకవర్గంలో వైసీపీ నాయకుల స్థాయిని బట్టి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ప్యాకేజీలను ముట్టచెబుతున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అదేవి ధంగా డోన్ మున్సిపాలి టీల్లో వార్డుల్లో ఎన్నికల ప్రచారాల కోసం పెద్దఎ త్తున ప్యాకేజీలతో డబ్బు వెదజల్లుతున్నట్లు రాజ కీయ వర్గాల్లో వినికిడి. ఇలా ప్యాకేజీల రూపంలో రూ.కోట్ల డబ్బు వెదజల్లినట్లు నియోజకవర్గ రాజకీయాల్లో ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది. వలంటీర్లకు విలువైన వాచ్‌లు పంపిణీ చేసినట్టు సమాచారం. అలాగే ప్యాపిలి మండలానికి చెందిన ఓ టీడీపీ నాయకుడిపై ఒత్తిడి తెచ్చి రూ.10 లక్షలకు పైనే ఎరగా చూపి లొంగదీసుకున్నట్టు తెలిసింది.



కుల సంఘాలపై వల

డోన్ నియోజకవర్గంలో అధికార వైసీపీ ప్రలోభా లతో ఓటర్లపై వల విసురుతోంది. ఎన్నికల్లో వ్యతి రేక పరిస్థితులు ఎదురవుతుండటంతో మంత్రి బుగ్గన కుల సంఘాలను తమ వైపు తిప్పుకునేం దుకు ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు విమర్శలు న్నాయి. ఇప్పటికే పలు కుల సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి వైసీపీకి అనుకూలంగా పని చేయాలని తాయిలాలతో ఎర వేస్తున్నట్లు ప్రజల్లో చర్చ సాగుతోంది.



● డోన్ మండలంలో తటస్థంగా ఉన్న ఓ టీడీపీ నేతకు రూ.10 లక్షల బిల్లులు చేస్తామని నేరుగా అధి కార పార్టీ ప్రలోభపెట్టినా తిరస్కరించి టీడీపీకే మద్దతు తెలిపారన్న చర్చ సాగుతోంది. ఇలా పలు వురు టీడీపీ నాయకులకు అధికార పార్టీ నుంచి ఏదో రూపంలో ప్రలోభాలకు గురి చేస్తున్నా ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఉంది. ఇలా నియోజకవ ర్గంలో మంత్రి బుగ్గన ఎద్ద ఎత్తున ప్రలోభాలకు పాల్పడుతున్నా.. సంబంధిత అధికార యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలి చైర్మన్లుగా ఆ ముగ్గురు

- ఉమ్మడి జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం
- నంద్యాలకు రెండు సార్లు వరించిన చైర్మన్ పదవి
- నాలుగు దశాబ్దాల క్రితం మండలి చైర్మన్‌గా నివర్తి వెంకటసుబ్బయ్య
- 2007 నుంచి 2017 వరకు మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ. చక్రపాణి
- 2017 నుంచి 2018 వరకు ఏడాదిపాటు ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల టౌన్, మే 1 : శాసన మండలికి చైర్మన్లుగా ముగ్గురు రాజకీయ ఉద్దండులు ఎన్నికై నంద్యాల, కర్నూలు ప్రాంతాల ప్రాముఖ్యతను చాటారు. నంద్యాలకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు నివర్తి వెంకటసుబ్బయ్యకు, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉండేవి. అప్పట్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరిని నియమిస్తే బాగుంటుందన్న సలహాను ఇందిరాగాంధీ నంద్యాలకు ఫోన్ చేసి నివర్తి వెంకటసుబ్బయ్యను అడగటం, జలగం వెంగళరావు పేరును నివర్తి వెంకటసుబ్బయ్య సూచించడంతోనే జల గంను ముఖ్యమంత్రిగా ఇందిరాగాంధీ ప్రకటించినట్లు ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో జలగం వెంగళరావు నంద్యాల నేత నివర్తి వెంకటసుబ్బయ్యకు శాసన మండలి చైర్మన్‌గా అవకాశం కల్పించారని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటు న్నాయి. 1974 జులై 2వ తేదీ నుంచి 1978 మార్చి 28వ తేదీ వరకు నివర్తి వెంక టసుబ్బయ్య శాసన మండలి చైర్మన్‌గా వ్యవహరించారు. చని పోయే వరకు(1978 మార్చి 28) చైర్మన్ హోదాలోనే నివర్తి వెంకటసుబ్బయ్య తుది శ్వాస విడిచాడు.

2007 నుంచి 2017 వరకు మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ. చక్రపాణి:

2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది. అప్పటికే జిల్లాకు చెందిన, ఓర్వకల్లు మండలం ఉసేనాపురం బీసీ వర్గానికి చెందిన డాక్టర్ ఎ. చక్రపాణి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీతో పాటు ఏఐసీసీలోని ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ వస్తున్నారు. మొదట్లో 1976 నుంచి 1985 వరకు శాసన మండలి సభ్యుడిగా చక్రపాణి పని చేశారు. న్యాయ విద్యలో పీహెచ్‌డీ చేసిన వ్యక్తిగా, ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి డిప్యూటీ చైర్మన్‌గా, చీఫ్ విప్‌గా, ప్రివిలైజేస్ కమిటీ చైర్మన్‌గా, కమిటీ ఆన్ అస్యూరెన్స్, కమిటీ ఆన్ పెడేషన్స్, ఇతర హౌస్ కమిటీల్లో చక్రపాణికి విశేష అనుభవం ఉండేది. ఈ నేపథ్యంలో 2007లో ఏపీ శాసన మండలిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించింది. డాక్టర్ చక్రపాణికి కాంగ్రెస్ పార్టీ మండలి సభ్యుడిగా నామినేట్ చేస్తూనే చైర్మన్‌గా కూడా అవకాశం కల్పించారు. 2007 ఏప్రిల్ 3 నుంచి 2011 మార్చి 29 వరకు మొదటి దఫా, 2011 జూన్ 4వ తేదీ నుంచి 2017 మే 27వ తేదీ వరకు సుదీర్ఘకాలం శాసన మండలి చైర్మన్‌గా డాక్టర్ ఎ చక్రపాణి పని చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.


నివర్తి వెంకటసుబ్బయ్య


డాక్టర్ ఎ.చక్రపాణి యాదవ్


ఎన్ఎండీ ఫరూక్

2017 నుంచి 2018 వరకు ఏడాదిపాటు ఎన్ఎండీ ఫరూక్ చైర్మన్‌గా:

నంద్యాలకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఎన్ఎండీ ఫరూక్ ముచ్చ టగా మూడోసారి శాసన మండలికి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 1983 టీడీపీ ఆవి ర్భావం నుంచి పార్టీ మారని వ్యక్తిగా ఫరూక్‌కు గుర్తింపు ఉంది. 1985, 1994, 1999లో నంద్యాల ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1989, 2004లో నంద్యాల అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. 2009, 2014లో లోక్‌సభకు పోటీ చేసి ఫరూక్ ఓడిపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక ఏర్పడిన నవ్యాంధ్రలో 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. నంద్యాల ఎమ్మెల్యేగా వైసీపీ తరుపు నుంచి ఎన్నికైన భూమా నాగిరెడ్డి 2016లో టీడీపీలో చేరడం, ఆ తరువాత గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. 2017లో జరిగిన నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు బాధ్యతలు ఎన్ఎం డీ ఫరూక్‌కు అప్పగించారు. భూమా బ్రహ్మానందరెడ్డి గెలిచిన అనంతరం టీడీపీ ప్రభుత్వం ఎన్ఎండీ ఫరూక్‌కు గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యుడిగా నామినేట్ చేసింది. మైనార్టీ వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు కావడంతో ఫరూక్‌ను శాసన మండలి చైర్మన్‌గా ప్రకటించింది. 2017 నవంబరు 15 నుంచి 2018 నవంబరు 10 వరకు శాసన మండలి చైర్మన్‌గా ఎన్ఎండీ ఫరూక్ ప్రాతి నిధ్యం వహించారు. దీంతో శాసన మండలికి ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు రాజ కీయ ఉద్దండులు చైర్మన్లుగా వ్యవహరించారు.



ఎమ్మెల్యేగా ఒక్క మహిళ కూడా ఎన్నిక కాలేదు

బనగానపల్లె, మే 1: పూర్వపు కోవెలకుంట్ల నియోజకవర్గం లోను, డీలిమిటేషన్ తర్వాత ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పడ్డ బనగానపల్లె నియోజకవర్గంలో ఒక్క మహిళా ఎమ్మెల్యే కూడా ఎన్నిక కాలేదు. బనగానపల్లె నియోజవర్గంలో ప్రతి ఎన్నికలోను మహిళా ఓటర్లే అధికం. కాని ఏనాడు బనగానపల్లె నియోజవ ర్గంలో మహిళలు ఎమ్మెల్యే కాలేదు. ప్రధాన రాజకీయ పార్టీలు మహిళలకు ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదు. కోవెలకుంట్ల నియోజక వర్గం ఉన్నప్పుడు మొత్తం ఒక ఉప ఎన్నికతో సహా 13 సార్లు ఎన్నికలు జరిగాయి. 1999లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ప్రత్యేకంగా బనగానపల్లె మండలం ప్రత్యేక నియోజకవ ర్గంగా ఏర్పడింది. ఇప్పటికీ బనగానపల్లె నియోజకవర్గంలో డీలి మిటేషన్ తర్వాత నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. బన గానపల్లె నియోజవర్గంలో మొత్తం ఓటర్లు ప్రస్తుతం 2,38,900 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుష ఓటర్లు 1,17,344 మంది, స్త్రీ ఓటర్లు 1,21, 531 మంది ఉన్నారు. అలాగే ట్రాన్స్ జెండర్లు 25 మంది ఉన్నారు.

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మహిళల ఓట్లే అధికం

రుద్రవరం, మే 1: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. రుద్రవరంలో పురుషులు 18755, మహిళలు 18899, ఇద్దరు ట్రాన్స్ జెండర్, 144 మంది మహిళలు అధికంగా ఉన్నారు ఆళ్లగడ్డలో పురుషులు 31085, మహిళలు 3269, ట్రాన్స్‌జెండర్లు నలుగురు, అధికంగా మహిళలు 1524 మంది ఉన్నారు. శిరివెళ్లలో పురుషులు 25527, మహిళలు 23843, థర్డ్ జెండర్ ఇద్దరు, 276 మంది మహిళలు అధికంగా, చాగలమర్రి పురుషులు 20180, మహిళలు 20584, థర్డ్‌జెండర్ ఒకరు, మహిళలు అధికంగా 404, దొర్నిపాడు పురుషులు 10084, మహిళలు 10202, థర్డ్‌జెండర్ ఒకరు, మహిళలు అధికంగా 118, ఉయ్యాలవాడ పురుషులు 11284, మహిళలు 11572, థర్డ్‌జెండర్ ఇద్దరు, మహిళలు అధికంగా 288 మంది ఉన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీలో 144లో 295 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 2,32,676 మంది ఉన్నారు. వీరిలో పురుషులు1,14,955 మంది, మహిళలు 1,17,709 మంది, థర్డ్ జెండర్ 12 మంది ఉన్నారు.

ఓటరు మాట

అన్న క్యాంటీన్లు తెరవాలి



పేద వారికి ఆకలి తీర్చే రూ.5 భోజన పథకాన్ని చట్ట బద్ధం చేసి అమలు చేయాలి. అన్న క్యాంటిన్‌లను మళ్లీ తెర వాలి. శాంతి భద్రతలను పటిష్టం చేయాలి. రాష్ట్ర ప్రగ తిని కాంక్షించి ప్రజలంతా మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.

-అవుల ప్రతాప్, చాగలమర్రి

అభివృద్ధికే నా ఓటు



రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే వారికే ఓటు వేస్తా. ప్రస్తుతం ఐటీ అంటే హైదరబాదు, బెంగుళూరుకు గుర్తుకు వస్తాయి. ఆ విధంగా రాష్ట్రంలోను ఐటీని అభి వృద్ధి చేయాలి. ఓటు భవిష్యత్తుకు ఉపయోగపడేలా చూసుకొని సమ ర్థవంతమైన పాలకులకు ఓటు వేస్తా.

- సాయి సుదర్శన్, డిగ్రీ, చాగలమర్రి

ఉపాధికి భరోసా అవసరం



యువతకు ఉపాధి అవకాశాలు, మంచి కేరిర్ అందించే ఐటీ రంగం అభివృద్ధి చెందాలి. నైపుణ్యం ఉన్న యువకులు ఐటీ రంగంలో పారిశ్రా మిక వేత్తలుగా ఎదిగి మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పిం చాలి. ఇది రాష్ట్రంలో సంపద సృష్టికి దోహద పడుతుంది. ఈ దిశగా ఆలోచించే ప్రభుత్వం కొలువుదీరాలి. అలాంటి నేతలకు ఓటు వేయాలి.

- తేజ, చాగలమర్రి

ప్రలోభపెడతారు.. జాగ్రత్త



ఓటర్లను ప్రలోభ పెట్టి గెలవాలను కునే వారికి బుద్ధి చెప్పాలి. ఇలాంటి వారు గెలిస్తే సంపదపైనే దృష్టి పెడ తారు. ఓటరు బాధ్యతగా వ్యవహరిస్తే రాష్ట్ర భవిష్యత్తును మార్చే ప్రభుత్వం సాధ్యం. అభివృద్ధి, ప్రాజెక్టులు, పరిశ్ర మల ఏర్పాటుకు ప్రాధాన్యతనిచ్చే నేతలను ఎన్నుకుంటే రాష్ట్రానికి, దేశానికి మేలు జరుగుతుంది. ఈ దిశగా ఓటర్లు ఆలో చించి ఓటు వేయాలి.

- చైతన్య, చాగలమర్రి

ఎన్నికల సిత్రాలు


డోన్ మండలం రేకులకుంటలో తాగునీటి సమస్యను తెలుసుకుంటున్న కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి


శిరివెళ్లలో మహిళల సమస్యలను తెలుసుకుంటున్న ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ


కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె, కోరుమానుపల్లె, అబ్దులాపురం గ్రామాల్లో బీసీ జనార్దన్ రెడ్డి ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు


గడివేములలో పాణ్యం టీడీపీ అభ్యర్థి గౌరు చరితను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు


నంద్యాల మండలంలోని భీమవరం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ అభ్యర్థి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా


వెలుగోడు మండలం వేల్పనూరు, రేగడ గూడూరు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తున్న శ్రీశైలం టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి


మిడూతురు మండలంలోని దేవనూరు గ్రామంలో టీడీపీ శ్రేణులతో నందికొట్కూరు అభ్యర్థి గిత్తా జయసూర్య ప్రచారం


గడివేముల మండలంలో నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో కలసి ప్రచారంలో పాల్గొన్న గౌరు చరిత

అభ్యర్థి ఫొటో చూసి ఓటు వేయవచ్చు



శిరివెళ్ల, మే 1: ఎన్నికల నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు పలు సంస్కరణలు చేపడుతూ వస్తోంది. పారదర్శకమైన పోలింగ్‌కు అవసరమైన మార్పులు, చేర్పులు తీసుకు వస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ ఎన్నికల్లో సైతం ప్రత్యేకతలు ఉండనున్నాయి. ఈవీఎంలో అభ్యర్థి పేరు, గుర్తుతో పాటు అభ్యర్థి ఫొటో సైతం చేర్చనున్నారు. దీంతో ఓటర్లు అభ్యర్థులను సలువుగా గుర్తించి తమ ఓటు హక్కును విని యోగించుకునే వెసులుబాటును కల్పించనున్నారు. నోటా వద్ద మాత్రం ఎలాంటి ఫొటో ఉండదు. గత ఏడాది చెన్నైలోని ఆర్‌కే నియోజకవర్గంతో సహా ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల సంద ర్భంగా ఈవీఎంలపై అభ్యర్థుల ఫొటోలు ఉపయోగించారు.

పెద్దాయన పంచ్



మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి

గులకరాయి సీఎం

వెల్దుర్తి: చిన్న గులకరాయి దాడికి బ్యాండేజ్ వేయించుకున్న సీఎం జగన్ డ్రామాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. పోయిన ఎన్నికల్లో కోడికత్తి డ్రామా.. ఇప్పుడు గులకరాయి డ్రామా.. సీఎం ప్రతిసారి ఇలా నవ్వులపాలవుతున్నాడు. వైసీపీ నాయకులు దొడ్డిదారిన వలంటీర్లతో రాజీనామా చేయించి వారిని కార్యకర్తలుగా వాడుకుంటున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా గెలిచేది టీడీపీనే.

- మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి

కూల్.. కూల్‌గా..

కోసిగి మే 1: మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి మండుటెండలను సైతం లెక్క చేయకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తనతో పాటు తమ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎండ వేడిమికి ఇబ్బందులు పడకుండా గ్రామంలోని పెద్ద చెట్ల కింద ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని సజ్జలగుడ్డం, దేవరబెట్ట, జంపాపురం గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో చెట్ల నీడన ఎన్నికల ప్రచార రథంపై నుంచి నిర్వహించాడు.



ఆయన కోసం ఇలా...



రోడ్డుకు అడ్డుగా ఉంచి ట్రాక్టర్

కర్నూలు(రూరల్) మే 1: 'మన గ్రామానికి ఆదిమూలపు సతీషన్న ప్రచారానికి వస్తున్నారు.. ఇసుక ట్రాక్టర్లు నదిలోకి నో ఎంట్రీ...!' అంటూ వైసీపీ నాయకులు హుకుం జారీ చేశారు. కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మునగాలపాడు గ్రామానికి కోడమూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. ఆదిమూలపు సతీష్ బుధవారం ఎన్నికల ప్రచారానికి వచ్చారు. ఆయన ప్రచారంలో జనం కనిపించకపోతే తమ పలుకుబడి ఎక్కడ పడిపోతుందోనని స్థానిక వైసీపీ నాయకులు అనుకున్నారేమో తెలియదు గానీ, వెంటనే జనం కోసం ఒక హుకుం జారీ చేశారు. గ్రామంలో ఉన్న ఇసుక ట్రాక్టర్‌లకు సంబంధించిన డ్రైవర్లు, కార్మికులను పనికి వెళ్లవద్దంటు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం వైసీపీ అభ్యర్థి సతీష్ ప్రచారం ఉండటంతో నదిలోకి ఏ ఒక్క ట్రాక్టర్‌ను వెళ్లనివ్వకుండా ఏకంగా తుంగభద్ర నదికి వెళ్లే దారికి అడ్డంగా ట్రాక్టర్ ట్రాలీ పెట్టేశారు. దీంతో ఇసుక పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్న లేబర్లు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఈసారి నిర్ణేతలు వారే..

పిల్లల ఆలోచన ప్రకారమే ఓటు వేద్దామనుకుంటున్న పెద్దలు



ఆదోని, మే 1: ఓట్ల పండగకు ఇక 11 రోజులే ఉంది. ప్రధాన పార్టీల ప్రచార హోరు పతాక స్థాయికి చేరింది. రాజకీయ పక్షాలన్నీ తమకే ఎందుకు ఓటేయాలో ఓటర్లకు విడమరిచి చెబుతున్నాయి. వారిని తమ వైపునకు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. అయితే ఓటు ఎవరికి వేయాలనే విషయంలో కుటుంబంలోని పెద్దలు ఒక పార్టీ వైపు మొగ్గు చూపుతుంటే. అదే కుటుంబంలోని యువత మరో పార్టీ వైపు మొగ్గు చూపుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పింఛన్‌దారుల్లో చాలా మంది ప్రస్తుతం తమకు లభిస్తున్న దాంతో సంతోషంగా ఉన్నామని, ఇప్పుడు కొత్తగా మరో పార్టీకి ఎందుకు ఓటేయాలనే భావన వ్యక్తం చేస్తున్నారు. ప్రయోగాలు చేస్తే ఉన్నది పోతుందేమోనన్న ఆందోళన కొంతమందిలో కనిపిస్తోంది. పిల్లల ఆలోచన మాత్రం అందుకు భిన్నంగా ఉంటోంది. ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వ వైఫల్యమే ఇందుకు కారణం. వైసీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడదల చేస్తామని ఆ ఊసే ఎత్తకపోవడం వంటి అంశాలు యువతపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. ఈ అంశాలపై వారిలో ఉన్న ఆగ్రహాన్ని చల్లార్చడంలో అధికార పార్టీ సరిగ్గా వ్యవహరించలేక పోయిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆ అసంతృప్తి ప్రభావం వారి ఇంటిలోని పెద్దలపైనా పడే అవకాశం బలంగా ఉండనుందని తెలుస్తోంది.

ఆదోనిలో అభివృద్ధి ఏదీ?



- సమస్యలు పట్టని పాలకులు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో దౌర్జన్యాలు.. దందాలే..!

ఆదోని, మే 1: ఆంధ్ర ముంబాయిగా పిల్చుకునే ఆదోని పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో వెనుకబడిపోయింది. వాణిజ్య కేంద్రంగా రాణించాల్సిన ఆదోని మూఢాచారాల నిలయంగా మిగిలిపోయింది. ఆదోని నియోజకవర్గం 1952లో ఆవిర్భవించింది. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ ఐదేళ్లలో ఆదోని నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. ఆదోని పట్టణంలో మునిసిపల్ నిధులతో అక్కడక్కడా సీసీ రహదారులు వేశారే తప్ప, ప్రభుత్వ నిధులతో మాత్రం అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుత ఎమ్మెల్యే కూడా అభివృద్ధి గురించి మాట్లాడకుండా జగన్ సీఎం అయ్యాక బటన్ నొక్కి నగదు రూపంలో అందిస్తున్నారంటూ ప్రచారం చేసుకుంటున్నారు.



ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారి

కన్ను పడితే కబ్జాజనే..

ఆదోని పట్టణంలో విలువ చేసే ఆస్తులపై ఆయన కన్నుపడితే కబ్జాకు గురవ్వాల్సిందేనన్న అపవాదు బలంగా ఉంది. ఎవరైనా ఆయనను విమర్శిస్తే మాత్రం ఆయన దండుపాల్యం బ్యాచ్ అక్కడ వాలిపోతుంది. వారిపై దాడులు చేయడం, బెదిరించడం, లేదా రెడ్డి ఇంటికి పిలుస్తున్నాడని రప్పించుకొని ఆయన ఎదుటనే కొట్టడం చేస్తారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. గ్రామాల్లో అయితే ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోవడం, మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తున్నా, దాన్ని దాటుకుంటూ వెళ్లి ఓట్లు అడుగుతున్నారే తప్ప, అభివృద్ధి చేస్తానని మాత్రం హామీ ఇవ్వడం లేదు.

సాయిప్రసాద్‌రెడ్డి 2004లో కాంగ్రెస్ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగాను, 2014, 2019 వైసీపీ నుంచి రెండు దఫాలుగా గెలుపొందారు. 2009లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ఈయన కార్యకర్తల పట్ల దురుసుగా ప్రవర్తిస్తారనే అపవాదు ఉంది. తన ఇంటికి ఎవరు వచ్చినా నిలబడి ఉండాలి తప్ప ఆయన ఎదురుగా కూర్చోనివ్వరనే విమర్శలు కూడా ఉన్నాయి. కనీస వెసులుబాటు లేదని, కూర్చుంటే ఏమంటాడోనన్న భయంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు అలాగే నిలబడి ఉండాల్సిన పరిస్థితి.

వైసీపీ పాచిక పారేనా..!

ప్రభావితం చేసే అంశాలు..

- ఆదోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైన దృష్టి సారించలేదు. ఇటీవల టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షినాయుడు మండగిరి పంచాయతీతో పాటు దిబ్బనకల్లు, సాదాపురం, గోనబావి, హవ్వనూరు, విరుపాపురం గ్రామాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి రూ.12కోట్లతో నాగనాథనహళ్లి గ్రామం దగ్గర ప్రత్యేక సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ ఏర్పాటు చేసి నిర్మించేందుకు మంజూరు చేయించారు. పనులు సైతం తుదిస్థాయికి చేరాయి. ఎల్లెల్సీ నుంచి నీటిని పంపింగ్ చేసి సరఫరా చేస్తున్నారు.
- టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్లు పూర్తయినా, లబ్ధిదారులకు మాత్రం ఇళ్లను ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేసింది. అదికాకుండా జగనన్న కాలనీ అంటూ ఒక సెంటు స్థలంలో ఇళ్లు కట్టిస్తామని పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టారు. అక్కడికి వెళ్లేందుకు విముఖత చూపుతున్నారు. పట్టణానికి దగ్గరలో ఉన్న టిడ్కో ఇళ్లే ఇవ్వలేని ఎమ్మెల్యే, వారికి కావాలసిన వ్యక్తుల పేర్లు రాసుకొని, వారికి మాత్రమే ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- ఆదోనిలోని ఆస్పరి నుంచి ఆలూరు రోడ్డు వరకు బైపాస్ పనులు ఇంతవరకు ప్రారంభించనేలేదు. డీఎస్పీ బంగ్లా సమీపంలో రైల్వే ట్రాక్‌పైన వంతెన నిర్మాణం చేయాలనే ప్రతిపాదన సైతం ఉంది. వంతెన లేకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.
- ముఖ్యంగా ఆదోని రహదారులు ఏళ్ల క్రితం అప్పటి జనాభాను బట్టి నిర్మించారు. రోజు రోజుకూ జనాభా పెరుగుదలతోపాటు ఇతర గ్రామాల నుంచి మేజర్ డివిజన్ కేంద్రం కావడం, ప్రధాన మార్కెట్ యార్డు ఉండడంతో రైతన్నలు తమ పంట దిగుబడులను విక్రయాలకు వస్తారు. అయితే రహదారులు విస్తరణ జరగకపోవడంతో ట్రాఫిక్‌కు నిరంతరం అంతరాయం ఏర్పడడం, పట్టణ ప్రజలు ప్రజాప్రతినిధులపై ఈసడించుకుంటున్నారు.



పురపాలకలో పారిశుధ్యం అస్తవ్యస్తం

- పత్తి మిల్లులు ఉండే ఆదోనిలో యువతకు అవసరమైన ఉపాధి చూపే పరిశ్రమలు లేకుండా పోయాయి. రాయలసీమ మిల్లు, కొఠారి మిల్లు, ఎన్‌టీసీ మిల్లు మూతపడడం వల్ల వీధిన పడిన కార్మికులకు ఇప్పటి వరకు ఉపాధి లేక ఎంతో మంది ప్రాణాలు సైతం పోయాయి. దీనికి ప్రత్యామ్నాయం నేతలు చూపడం లేదనే భావన కార్మికుల్లో ఉంది.
- ఆదోని మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాల కంటే దళారుల ప్రయోజనాలకే నేతలు కొమ్ముకాయడంపై రైతుల్లో పూర్తిగా వ్యతిరేకత ఉంది. మార్కెట్‌లో దొంగతనాలు, కాటాలో మోసాలు, దళారుల బెడదపై ఇక్కడి నాయకులు దృష్టి పెట్టకపోవడం దారుణమని వారంటున్నారు.

పొరుగు మద్యం కట్టడికి ప్రత్యేక దళాలు

- దుకాణాలు, బార్ల అమ్మకాలపై సీసీ కెమెరాల నిఘా
- 13 రవాణ వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు
- సెబ్, పోలీసుల సమన్వయంతో తనిఖీలు
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు

కర్నూలు (అర్బన్), మే 1: పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే మద్యం రావాణాను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెంటెంట్ ఎం సుధీర్ బాబు తెలిపారు. బుధవారం నగరంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా పరిధిలోని అన్ని ఏపీబీసీఎల్ రిటైల్ మద్యం దుకాణాల బార్లు, టూరిజం బార్లు, అన్ని ఇతర లైసెన్స్‌ల మద్యం అమ్మకాలపై నిఘా పెట్టామని అన్నారు. వాటి కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షించడంతోపాటు మద్యం హోల్‌సేల్ డిపో కార్యకలాపాలు పర్యవేక్షణ నిమిత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం రావాణా చేసే 13 వాహనాలకు కూడా జీపీఎస్ సిస్టం అమర్చామని, వాటి కదలికలను నిరంతరం పరిశీలించే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రత్యేకించి మద్యం షాపుల పర్యవేక్షణ అధికారులు ఈ నెలలో 805 సార్లు, 243 పర్యాయాలు బార్లను తనిఖీ చేశామని చెప్పారు. ఎన్నికల సమయంలో మద్యం నిల్వలకు సంబంధించిన సమాచారం. ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ తదితర అక్రమాల గురించి ఫిర్యాదు చేసేందుకు జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని తెలిపారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఎం సుధీర్ బాబు

అభ్యర్థులకు కొత్త కష్టం

- ప్రత్యర్థులు చేరిన పార్టీలో ఉండలేమని వెళ్లిపోతున్న నాయకులు
- తలపట్టుకుంటున్న అభ్యర్థులు

గోనెగండ్ల, మే 1: రాజకీయ పార్టీ అభ్యర్థులు తమ పార్టీలోని వర్గపోరుతో సతమతమవుతున్నారు. ఎంత బుజ్జగించినా ససేమిరా అంటూ మరో పార్టీలో చేరుతున్నారు. దీంతో అభ్యర్థులు తలపట్టుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో ఇలాంటి రాజకీయాలు నేతలకు తలనొప్పిగా మారాయి. గ్రామాల్లో ప్రతి పార్టీలో రెండు మూడు వర్గాలు ఉన్నాయి. అయితే ఆ వర్గాలను నేతలు సముదాయించుకొని కాలం వెల్లదీస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో ఒక వర్గానికి గ్రామ పెత్తనం ఇచ్చి మరో వర్గానికి ఇవ్వకపోతే పోరు తీవ్రమవుతోంది. ఇదిఇలా ఉంటే కొత్తగా పార్టీలో చేరిన వ్యక్తులు పెత్తనం చెలాయిస్తే మాత్రం పాత వర్గం వారు సహించలేక రాత్రికి రాత్రే పార్టీలు మారిపోతున్నారు. అదనంగా కొంత బలం చేకురిందనే లోపే ఉన్న సొంత బలం కాస్తా చేజారి పోతోంది. దీంతో అభ్యర్థులకు ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. ఎంత బుజ్జగించే ప్రయత్నాలు చేసినా ససేమిరా అంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఎమ్మిగనూరులో నియోజకవర్గంలో జరిగాయి. ఎవరు ఎప్పుడు ఏపార్టీకి మారుతాడు అన్నది నేతలకు అంతుచిక్కక తలపట్టుకుంటున్నారు.

పార్టీలో చేర్పించడం వ్యాపారంగా చేసుకున్నారు:

పలు పార్టీలో కొంతమంది ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తమకు తెలిసిన, పరిచయం ఉన్న వారిని ఆయా పార్టీలో చేర్పించడాన్ని వ్యాపారంగా మలుచుకుంటున్నారు. పలానా వ్యక్తులు వందమంది పార్టీలో చేరుతారు వారికి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు ఖర్చులకు ఇవ్వాలంటూ అభ్యర్థి దగ్గర బేరాలు పెడుతున్నారు. అందులో సంగం ఖర్చు చేసి మిగిలిన సగం డబ్బును ఈ ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తమ జేబులో వేసుకుంటున్నారు. కొంతమంది నాయకులకు ఇదో వ్యాపారంగా మారిపోయింది. కండువాలు దీంతో అభ్యర్థులు జరిగే తతంగమంతా తెలిసినప్పటికీ ఏమి అనలేని పరిస్థితి.



గ్రూపులతో విభేదాలు:

గ్రామాల్లో గ్రూపు తగాదాలతో విభేదాలు బయటపడుతున్నాయి. పోలింగ్ రోజు దగ్గర పడుతుండటంతో గ్రామాల్లో ప్రచారం హోరు సాగుతోంది. అయితే ఒకే పార్టీలో నాలుగైదు గ్రూపులుగా ఏర్పడి గ్రామంలో ఎవరికి వారే ప్రచారం నిర్వహిస్తున్నారు. దీంతో అభ్యర్థులకు తల నొప్పి మొదలైంది. తాలూకా నేతలు వచ్చినప్పుడు మాత్రమే అందరూ కలుస్తారు. వారు అటు వెళ్లగానే ఎవరికి వారే గ్రామాల్లో తిరుగుతారు. వర్గ విభేదాల కారణంగా మొదటికే మోసం వస్తుందేమోనని ఆయా పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారు.



ఆదోనిలో కురువల ఆత్మీయ సమావేశానికి వస్తున్న టీడీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు



ఎమ్మిగనూరు మండలంలోని నాగలదిన్నె గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి



కోసిగి మండలం సజ్జలగుడ్డం గ్రామంలో ప్రచార రథంపై మాట్లాడుతున్న మంత్రాలయం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి



దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్రగౌడ్



కోడుమూరు పట్టణంలో ని ఇంటింటి ప్రచారంలో సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి



కర్నూలు నగరంలోని 12వ వార్డులోని రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని డబరా ప్రాంతంలో ఓ వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న టీజీ భరత్



వెల్దుర్తి మండలంలో బుధవారం కొసనపల్లె గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న పత్తికొండ టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు, పక్కనే ఎంపీ అభ్యర్థి నాగరాజు

వైసీపీ వస్తే అధికారికంగా భూకబ్జాలు

• భూ యాజమాన్య హక్కు చట్టం తీసుకురావడం దుర్మార్గం • ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరిత, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి • గడివేములలో ప్రచారం



ప్రచారంలో గౌరు చరిత, బైరెడ్డి శబరి



పసుపు రంగు బాణసంచా కాల్చుతున్న కార్యకర్తలు



భారీగా హాజరైన జనం

గడివేముల, మే 1: వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజల భూములను అధికారికంగా కబ్జా చేస్తారని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం వారు గడివేములలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన భూయాజమాన్య హక్కు చట్టం కబ్జాకోరులకు, అక్రమార్కులకు ఊతమిచ్చేలా ఉందన్నారు. ప్రజల భూముల ఒరిజనల్ పత్రాలను ప్రభుత్వం దగ్గర పెట్టుకొని నకిలీ పత్రాలను రైతులకు ఇస్తామని అనడం దుర్మార్గమైన చర్య అన్నారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, రాత్రికి రాత్రే ఆన్‌లైన్‌లో పేరు మార్చి రైతుల భూములను స్వాహా చేశారని ఆరోపించారు. రైతుల పొలాల వద్ద, పాసు పుస్తకాలపై జగన్ ఫొటోలు పెట్టుకుంటున్నారని అన్నారు. జగనన్న సమగ్ర భూ సర్వే పేరుతో రైతుల పట్టా భూములను ఆన్‌లైన్‌లో ఇనామ్ భూములుగా నమోదు చేస్తున్నారని అన్నారు. అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టక పోవడంతో సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, టీడీపీ అధికారంలోకి వస్తే మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. వైసీపీ నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని అన్నారు. హామీలు అమలు చేయలేని వైసీపీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గడివేములలో వైసీపీ నాయకుల అరాచకాలకు అంతేలేకుండా పోయిందని అన్నారు. కొర్రపోలూరు గ్రామంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి వారి అనునయులపై ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని అన్నారు. గడివేములలో ఆదాయం కోసం అస్తవ్యస్థంగా డ్రైనేజీ కాలువలను నిర్మించారని అన్నారు. ప్రణాళికబద్ధంగా నిర్మించక పోవడంతో పెద్ద మురుగు కాలువల్లోని నీరు చిన్న కాలువలో ప్రవహించి మురుగు సమస్య నెలకొందన్నారు. మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ ఎస్‌ఏ రఫిక్, ఈశ్వర్‌రెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, పంటా రామచంద్రారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్‌బాషా పాల్గొన్నారు.

● పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత నిర్వహించిన ఎన్నికల ప్రచారంతో గడివేముల పసుపుమయంగా మారింది. కార్యకర్తలు పసుపు రంగు బాణసంచాను పేల్చి టీడీపీ నాయకులు గజమాలతో గౌరుచరితమ్మను సత్కరించారు. అనంతరం గౌరు చరిత మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గడివేములలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జగనన్న కాలనీలో ఉన్న అనర్హులను గుర్తించి అర్హులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సీతారామిరెడ్డి, గడివేముల మాజీ సర్పంచ్ జమాల్‌బాషా, పంటా రామచంద్రారెడ్డి, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలకు పోచా ఏం చేశారు?: బైరెడ్డి



మాట్లాడుతున్న బైరెడ్డి

నందికొట్కూరు, మే 1: వైసీపీ ఐదేళ్ల కాలంలో నంద్యాల జిల్లాకు, నందికొట్కూరు నియోజకవర్గానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఏమి చేశారో చెప్పి ఈ సారి ప్రజలను ఓట్లు అడగాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నందికొట్కూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గోరుకల్లు రిజర్వాయర్ ఎప్పుడు కూలిపోతుందో తెలియదని, ఇదే కూలితే 5, 6 గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డితో కుందూ నదిపై జొలదరాసి రిజర్వాయర్ నిర్మించి తాగు, సాగునీరు అందిస్తున్నారా? కేసీ కాలువకు ప్రాణప్రదమైన గుండ్రేవుల రిజర్వాయర్‌ను నిర్మించారా? అని ప్రశ్నించారు. గత రబీలో కేసీ కాలువకు సాగునీరు అందవని చెప్పి కేసీ కాలువ ద్వారా దిగువకు నీరు తీసుకెళ్లలేదా? అలగనూరు రిజర్వాయర్ బండ్ కుండిపోయి దాదాపు ఐదేళ్లు అవుతోందని, కొత్తపల్లి మండంలోని ఎత్తిపోతల పథకాల నిర్వహణకు నిధులు మంజూరు కాకపోవడంతో అవి నిలిచిపోలేదా? అని ప్రశ్నించారు.

'సీఏఏపై అసత్య ప్రచారం నమ్మొద్దు'

సీఏఏపై అవగాహన లేని వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ముస్లింలు నమ్మవద్దని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక షాదీఖానాలో, మార్కెట్ యార్డులో జరుగుతున్న గోనె సంచుల అవకతవకలపై నిజానిజాలు తేల్చి తిన్న డబ్బులను కక్కిస్తామని అన్నారు.

'కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం'



మాట్లాడుతున్న ఎన్‌ఎండీ ఫరూక్

నంద్యాల (నూనెపల్లె), మే 1: కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, వైసీపీ మేనిఫెస్టో వెలవెలబోతోందని నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు.. బుధవారం టీడీపీ కార్యాలయంలో ఫరూక్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడారు. ప్రజల ఆస్తులపై జగన్ రెడ్డి ఫొటో చూస్తే గొడ్డలి గుర్తుకు వచ్చేలా ఉందని అన్నారు.

● ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ పిలుపు మేరకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాదులు, టీడీపీ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పలువురు ఫరూక్ సమక్షంలో పార్టీలో చేరారు.

నంద్యాల రూరల్: టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. నంద్యాల మండలంలోని భీమవరం గ్రామంలో ప్రచారం చేశారు. నంద్యాల అభ్యర్థి ఫరూక్‌తో పాటు మాజీ మంత్రి ఏరాసు ప్రతాప రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి తండ్రి చంద్రశేఖర్ రెడ్డిని భూమా బ్రహ్మానందరెడ్డి, ఫరూక్, ఏరాసు ప్రతాపరెడ్డి మర్యాద పూర్వకంగా కలవటం గమనార్హం. కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, జనార్ధన రెడ్డి, వహాబు, సుబాని ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం: ఎస్పీ

ఆత్మకూరు/వెలుగోడు, మే 1: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందని ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో పోలీసు, బీఎస్‌పీ బలగాలతో కవాతు నిర్వహించారు. ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, ఆత్మకూరు అర్బన్, రూరల్ సీఐలు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, ఎస్ఐలు నారాయణరెడ్డి, అశోక్, భూపాలుడు, హరిప్రసాద్‌లు ఉన్నారు. అదేవిధంగా వెలుగోడులో నిర్వహించిన కవాతులో ఎస్పీతో పాటు సీఐ నాగభూషన్, ఎస్ఐలు భూపాలుడు, వెంకటనారాయణ రెడ్డి, అశోక్, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

నంద్యాల క్రైం/గడివేముల: ప్రశాంతపోలింగ్‌ను కాంక్షిస్తూ నంద్యాల డీఎస్పీ ఎన్.రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాణ్యం సర్కిల్ గడివేముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్వేశి, కొరటమద్ది గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. పాణ్యం సీఐ నల్లప్ప, గడివేముల ఎస్ఐ వెంకటసుబ్బయ్య సిబ్బంది పాల్గొన్నారు.

'న్యాయం చేయాలి'

ఆత్మకూరు, మే 1: పోలీసులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని లక్ష్మీనగర్‌కు చెందిన లక్ష్మీదేవి అనే మహిళ డిమాండ్ చేశారు. తన కుమార్తె రూపశ్రీని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని, మృతిపై అనుమానాలు ఉన్నాయని బుధవారం ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నెల 25వ తేదీన తన కుమార్తె రూపశ్రీ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఫిర్యాదు చేస్తే తన భర్తను, కుమారుడిని చంపేస్తామని తన అల్లుడు బెదిరించినట్లు ఆరోపించారు.

వైసీపీని నమ్మి మళ్లీ మోసపోకండి: బుడ్డా

ఆత్మకూరు, మే 1: వైసీపీని నమ్మి దళితులు మరోసారి మోసపోకండి అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎంఎం ఫంక్షన్ హాల్‌లో మాలల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం దళితులు, మైనార్టీలు, రెడ్లు ఎంతో కృషి చేసినప్పటికీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ ఆయా వర్గాలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. టీడీపీ హయంలో దళితుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడంతో పాటు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారిమళ్లించినట్లు చెప్పారు. కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడగడంతో హింసించి మరణానికి కారకులయ్యారని తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవర్‌ను హత్య చేసి డోర్‌డెలివరీ చేసినా వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. తల్లి, చెల్లిని వదలకుండా మోసాలు చేస్తున్న జగన్ లాంటి పాలకులను ఎన్నుకుంటే రాష్ట్రంలోని దళిత, బడుగు, బలహీన వర్గాల పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. ఇకపోతే నియోజవర్గంలో డబ్బు మదంతో రెచ్చిపోతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి ఇక్కడి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఎక్కడి నుంచి వలసొచ్చిన శిల్పాకు ఇక్కడి ప్రజల కష్టాలేవి తెలియవని, తనది పక్కనే ఉన్న వేల్పనూరు గ్రామమని ఏకష్టమొచ్చినా ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.8కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేశానని, ఎమ్మెల్యే శిల్పా ఐదేళ్లలో దళిత వాడల అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు. అనంతరం మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్లలో సీఎం జగన్ రూ.13లక్షల కోట్లను అప్పు చేసి ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.2.75లక్షలు ఇచ్చానని చెబుతున్నప్పటికీ మిగతా సొమ్మును ఏం చేశారని ప్రశ్నించారు. జగన్ పాలనలో పంచభూతాలను వదలకుండా దోచుకున్నారని వివరించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయ్ మాఫీయాలతో అడ్డగోలుగా సంపాదించుకున్నారని విమర్శించారు. అంతకుముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు వైవీ సుబ్బారావు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏలీషా, రాష్ట్ర నాయకులు రాజు, స్థానిక నాయకులు కేశాలు, చింతలయ్య, రవికుమార్ ఉన్నారు.

● ఆత్మకూరు మండలంలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన పక్కీరమ్మ, ఆరేపల్లి రాజు, సుగాలి లక్ష్మన్న తదితరులతో పాటు 20కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. అలాగే బాపనంతాపురం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యురాలు శాంతమ్మ, బాల అంకన్న, మునయ్య, మహేష్, రామాంజనేయులు, విజయ్‌కిషోర్‌తో పాటు మరో 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వెలుగోడు: వైసీపీ వైఫల్యమే టీడీపీ విజయానికి నాంది అని శ్రీశైల నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డారాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఆయన తన స్వగ్రామమైన వేల్పనేరు, అలాగే రేగడ గూడూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఆయన కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగాల క్రిష్ణారెడ్డి, అంబాల రామసుబ్బారెడ్డి నారాయణ రెడ్డి , రెడ్డి క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు





వెలుగోడు మండలంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖరరెడ్డి, హాజరైన ప్రజలు

రాక్షస పాలనకు చరమగీతం పాడుదాం: మాండ్ర



తుమ్మలూరులో ప్రచారంచేస్తున్న మాండ్ర శివానందరెడ్డి



నెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న గిత్తా జయసూర్య



అల్లూరులో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్, మే 1: వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడుదామని టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పిలుపునిచ్చారు. నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో బుధవారం మాండ్ర సమక్షంలో కొత్తపల్లె మండలం టీడీపీ కన్వీనర్ నారపురెడ్డి ఆధ్వర్యంలో గువ్వలకుంట్ల గ్రామం వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. టీడీపీలో చేరిన వారిలో బాలకృష్ణ, ఈశ్వర్, రమేష్, నరసింహ, శివశంకర్, కన్నయ్య, సత్యనారాయణ, రామకృష్ణ ఉన్నారు.

● నందికొట్కూరు పట్టణ టీడీపీ నాయకుడు సురేంద్ర ఆధ్వర్యంలో 21 వవార్డుకు చెందిన వైసీపీ నాయకులు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారు మద్దిలేటి, శ్రీనివాసులు, నాగన్న, చాంద్‌బాషా, సూర్యరాజు, ఇంతియాజ్, మస్తాన్, సాజిద్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● రాష్ట్రంలో కొనసాగుతున్న విధ్వంస పాలనకు చరమగీతం పాడుదామని నందికొట్కూరు టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య అన్నారు. నందికొట్కూరు మండలంలోని కొణిదేల గ్రామంలో జయసూర్య రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మాండ్ర లింగారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాములపాడు: గ్రామీణ ప్రాంతాల పేదల భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని క్రిష్ణరావుపేట, తుమ్మలూరు, కోల్స్‌ఆనందాపురం, జూటూరు, రుద్రవరం గ్రామాల్లో ప్రచారం చేశారు. మాండ్ర మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే స్థానికులు ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, రవీంద్రరెడ్డి, గోవింద్, మధుకృష్ణ, చంద్రశేఖర్, సురేశ్, సత్యంరెడ్డి, యేసేపు, ఇబ్రహీం, అలీసాహెబ్, శివరామయ్య, జనార్దన్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిడుతూరు: దేవనూరు గ్రామంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, నాగేంద్ర ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య బుధవారం బాబు సూపర్ సిక్స్ పథ కాల పట్ల ఓటర్లకు వివరించడం జరిగింది. టీడీపీ పార్టీ మెనిఫెస్టో వల్ల ప్రతి కుటుంబానికి ఉపయోగకరంగా వుందని తెలిపారు. ఈ నెల 13న జరగబోయో సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ పార్టీని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, కలీం, గోరబాష, రామ గురుడు, జయరామి రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో బుధవారం టీడీపీ అభ్యర్థి గిత్తా జయసూర్య రోడ్‌షో, ప్రచారం చేశారు. జయసూర్య మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించడంతో పాటు హంద్రీనివా కాలువపై వీరాపురం, పీకే ప్రాగటూరు వద్ద వంతెనలు నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, నాయకులు లోకానందరెడ్డి, హేమసుందరరాజు, చాకలిరామస్వామి, రామిరెడ్డి, ఫరూక్ బాషా, విజేయుడు, శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు స్వాములు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

'నిస్వార్థ రాజకీయాలే లక్ష్యం'



కరపత్రాలను అందజేస్తున్న లక్ష్మీనరసింహ యాదవ్

నంద్యాల టౌన్, మే 1: కాంగ్రెస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, నిస్వార్థ రాజకీయాలే కాంగ్రెస్ లక్ష్యమని నంద్యాల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జె.లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. బుధవారం నంద్యాలలోని గాంధీనగర్, ముల్లాన్‌పట్టి, ఫరూక్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. అయన మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా, నోట్ల కట్టలతో ఓట్లను కొనుగోలు చేసి ప్రజాస్వామ్య వ్యవస్థకు తూట్లు పొడిచే పార్టీలకు ఓటు వేయొద్దని సూచించారు.

'నెలలోపు పిన్నాపురం రైతులకు నష్ట పరిహారం'

పాణ్యం, మే 1: మండలంలోని పిన్నాపురం రైతుల భూములకు నెలలోపల నష్టపరిహారం అందిస్తామని గ్రీన్‌కో యాజమాన్యం నిర్వాహకులు నాయుడు హామీ ఇచ్చారు. గత మూడు రోజులుగా పిన్నాపురం రైతులు సోలార్ పరిశ్రమలో కోల్పోయిన భూములకు నష్టపరిహారం ఇవ్వాలని గ్రీన్‌కో సంస్థపై ఆందోళనలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం రైతులు గ్రీన్ కో నిర్మాణ పనులకు వెళ్లే రహదారులను కంపచెట్లు, రాళ్లు వేసి అడ్డగించారు. పోలీసుల చొరవతో రైతులను గ్రీన్‌కో యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. గ్రీన్‌కో నిర్వాహకులు నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ చివరి లోగా రైతులకు అందాల్సిన పరిహారంపై రెవెన్యూ, తదతర అధికారులతో చర్చించి, ఇప్పటి వరకు అందించిన పరిహార వివరాలు పరిశీలించి పరిహారం అందిస్తామన్నారు. పరిహారం ఇవ్వని పక్షంలో రైతులు తమ భూములు స్వాధీనం చేసుకోవచ్చన్నారు. పరిహారం ఇచ్చిన తర్వాతే భూములు ఇవ్వాలన్నారు. అంత వరకు సోలార్ పనులకు ఎటువంటి ఆటంకం కలిగించరాదని రైతులను కోరారు. గ్రామంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ నల్లప్ప ఆధ్వర్యంలో పాణ్యం, గడివేముల ఎస్ఐలు అశోక్, వెంకట సుబ్బయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. గ్రీన్‌కో సిబ్బంది, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

మహానందిలో చిరుతపులి సంచారం

మహానంది, మే 1: మహానంది సమీపంలోని దేవస్థానం గోశాల పరిసరాల్లో బుధవారం తెల్లవారుజామున చిరుతపులి సంచరించినట్లు గోశాల కాపాలదారులు తెలిపారు. గోశాలకు అత్యంత సమీపంలో నల్లమల అడవి ఉండటంతో చిరుతపులి గోశాలలోని గోవులను ఆహారంగా తీసుకోవడానికి వచ్చివుండవచ్చుననే అనుమానాలు కూలీలు వ్యక్తం చేశారు. చిరుతపులి కొద్దిసేపు గోశాల పరిసరాల్లో పర్యటించిందని, అయితే చుట్టూ పకడ్బందీగా ముళ్లకంచ ఉండడంతో వీలు కుదరకపోవడంతో తిరిగి నల్లమలలోకి వెళ్లినట్లు తెలిపారు. కాగా అటవీశాఖ డీఆర్వో హైమవతి ఆధ్వర్యంలో సిబ్బంది చిరుతపులి సంచరించిన ప్రాంతంలో పాదముద్రలు సేకరించారు. కొలతల ఆధారంగా చిరుతపులి అని తెలిపారు.

'టీడీపీతోనే మైనార్టీల అభివృద్ధి'

గడివేముల, మే 1: టీడీపీతోనే ముస్లిం, మైనార్టీల అభివృద్ధి సాధ్యమని పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏ ఫరూక్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే ముస్లింల న్యాయం జరుగుతందని, ముస్లింలందరూ టీడీపీకి ఓటు వేయాలని కోరారు.

వెలుగోడు: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోతో ముస్లిం మైనార్టీలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని టీడీపీ మైనార్టీ నాయకులు సిద్దిక్, జాకీర్, హిదాయత్, రసూల్, ఖలీల్, అమీర్ అలిఖాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆసర్ పేటలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. జగన్ ప్రకటించిన మేనిఫెస్టోతో మైనారిటీలకు ఒరిగిందేమీలేదన్నారు. టీడీపీ అధికారలోకి వస్తేనే ముస్లింలకు న్యాయం జరుగుతుందన్నారు. మునిరుద్దీన్ నూర్ వజీర్, ఖుద్దూస్, మిద్దె నజీర్, జనసేన నాయకులు షాలు బాషా పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: టీడీపీని గెలిపిస్తేనే మైనార్టీలకు భవిష్యత్తు ఉంటుందని టీడీపీ నాయకులు అబ్దుల్ రెహమాన్, రషీద్‌మియా, సైఫుద్దీన్ అన్నారు. జూపాడుబంగ్లాలో బుధవారం మైనార్టీ నాయకులు ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మైనార్టీలకు సంక్షేమపథకాలు అందుతాయ న్నారు. నాయకులు రహంతుల్లా, అయూబ్, జిలానీ, రుస్తుంబేగ్, శాలుపైల్వాన్, బాలనారాయణగౌడు తదితరులు పాల్గొన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

కలిసికట్టుగా పనిచేద్దాం: సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్, మే 1: టీడీపీ కూటమి డోన్ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గెలుపు కోసం అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని సుబ్బారెడ్డి నివాసంలో యువ నాయకులు కోట్ల రాఘవేంద్రరెడ్డితో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎంతో నమ్మకంతో చిత్తూరు జిల్లాలోని పుంగనూరు అసెంబ్లీ ఎన్నికల సమన్వయకర్తగా తనకు బాధ్యతలు అప్పగించారన్నారు. గతంలో డోన్ టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చిన సమయంలో మూడేళ్లు అందరం కష్టపడి పార్టీని బలంగా తయారు చేశామన్నారు. కొన్ని కారణాలతో చంద్రబాబు డోన్ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని నిలిపారన్నారు. కోట్ల కుటుంబం నుంచే తాను రాజకీయంగా ఎదిగాననీ, ఆయన గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కోట్ల రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ ధర్మవరం సుబ్బారెడ్డి కోట్ల కుటుంబంలో సభ్యులేనని, ఆయనను నమ్ముకున్న వారందరికీ తాము అండగా ఉండి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈసమావేశంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడు, మాజీ ఎంపీపీ ఆర్ఈ రాఘవేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు, గంధం శ్రీనివాసులు, ప్రజావైద్యశాల మల్లికార్జున, ధర్మవరం గౌతమ్ రెడ్డి విజయకుమార్ రెడ్డి, అభిరెడ్డిపల్లె గోవిందు, షేక్షావలి చౌదరి, కృష్ణప్రసాద్, సుదర్శన్, ఎల్ఐసీ శ్రీరాములు, జయన్న యాదవ్, సర్పంచ్ రామిరెడ్డి పాల్గొన్నారు.

మోదీ, చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం

ప్యాపిలి, మే 1: కూటమి మేనిఫెస్టోను హర్షిస్తూ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనా అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వరరావుయాదవ్, గండికోట రామసుబ్బయ్య, టీ శ్రీనావాసలు, రామ్మోహన్‌యాదవ్, బీజేపీ, జనసేనా నాయకులు పాల్గొన్నారు.

డోన్: పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, నాయకులు శ్రీనివాసులు యాదవ్, బైసాని రాజు, గోవిందు, ప్రహ్లాద పాల్గొన్నారు.

బనగానపల్లె సెబ్ కార్యాలయం తనిఖీ

బనగానపల్లె, మే 1: పట్టణంలోని సెబ్ కార్యాలయాన్ని అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ బుధవారం తనిఖీ చేశారు. ఇప్పటి వరకు పట్టుబడ్డ వాహనాలు, సీజ్ చేసిన మద్యం, స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. సెబ్ సీఐ జోగేంద్ర, ఎస్ఐ పోతులయ్య ఉన్నారు.

పెద్దమ్మ ఆలయానికి విరాళం

బనగానపల్లె, మే 1: మండలంలోని టంగుటూరు పెద్దమ్మ ఆలయానికి టంగుటూరుకు చెందిన జంపని లక్ష్మీదేవి, బ్రహ్మానందరెడ్డి, వారి కుటుంబ సభ్యులు సింధూరి, రవీంద్రారెడ్డిలు బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.80వేలు విరాళం అందిచారు. ఈ విరాళాన్ని ఆలయాభివృద్ధికి వినియోగించాలని దాతలు కోరారు.

టీడీపీని గెలిపించాలి

నంద్యాల, మే 1(ఆంధ్రజ్యోతి): వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ మండలంలోని బాచేపల్లె గ్రామంలో వలంటీరుగా రాజీనామా చేసి గీతావాణి బుధవారం విఖ్యాత్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అలాగే నరసింహులు వారి కుటుంబ సభ్యులు టీడీపీ చేరారు.

రుద్రవరం: గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని నల్లవాగుపల్లె, తిప్పారెడ్డిపల్లె, కోటకొండ, శ్రీరంగాపురం గ్రామాల్లో ప్రజాగళం యాత్రలో పాల్గొని మాట్లాడారు. పార్థసారధిరెడ్డి, ఫక్కీరయ్యగౌడ్, మాచుపల్లె నరసింహులు, సత్యం, రాజు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి సాగనంపండి

బేతంచెర్ల, మే 1: రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని డోన్ టీడీపీ యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని ఆర్ఎస్ రంగాపురంలో టీడీపీ మండల కన్వీనర్ ఎల్లనాగయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. శేఖర్ మద్దిలేటి, నల్లారెడ్డి పాల్గొన్నారు.

'టీడీపీతోనే పేదల సంక్షేమం'

చాగలమర్రి, మే 1: రాష్ట్రంలో టీడీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని టీడీపీ నాయకులు అంజి, సుబ్బయ్య అన్నారు. బుధవారం మండలంలోని మద్దూరులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. నాయకులు వెంకటేష్, వీరయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

● చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహబూబ్‌బాషా అన్నారు. బుధవారం శెట్టివీడులో ప్రచారం చేశారు. పీరయ్య, మస్తాన్, లాలుబాషా, పెద్దదస్తగిరి పాల్గొన్నారు.

మాట తప్పడం కాటసాని నైజం

» రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేత హామీ ఏమైంది?
» మెజార్టీ ఇచ్చిన గ్రామాలను గాలికొదిలేశావ్
» ఎమ్మెల్యే కాటసానిపై బీసీ ఆగ్రహం

కొలిమిగుండ్ల రూరల్, మే 1: ఎన్నికల ముందు హామీలిచ్చి మాట తప్పడం ఎమ్మెల్యే కాటసాని నైజం అంటూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శించారు బుధవారం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లె, కోరుమానుపల్లె, అబ్దులాపురం గ్రామాల్లో బీసీ జనార్దనరెడ్డి ప్రజాగళం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే బీసీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని బహిరంగ సభలో హామీ ఇచ్చి ఓట్లు దండుకొని మాటతప్పి నాపరాతి పరిశ్రమ వర్గాలను మోసం చేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా నాపరాయి పరిశ్రమపై అనేక రకాల అదనపు పన్నులు మోపి, పరిశ్రమను నాశనం చేశారని ఆరోపించారు. సమస్యను కనీసం సిఎం దృష్టికి తీసుకవెళ్లలేని అసమర్థ ఎమ్మెల్యే అంటూ ఘాటుగా విమర్శించారు. గ్రామాల్లో నమ్మి వెంట నడిచిన నాయకులను, ఓట్లు వేసి మెజార్టీ ఇచ్చిన గ్రామాలను ఏమ్రాతం పట్టించుకోకుండా విస్మరించడం కాటసానికే చెల్లిందని విమర్శించారు. వైసీపీ హాయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని తద్వారా సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి చేస్తామన్నారు. అమ్మవడి ఇంట్లో అందరి పిల్లలకు ఇస్తామని, పింఛన్ రూ.4వేలకు పెంచుతామని, ప్రతి మహిళకు ఏడాదికి రూ.18వేలు, 3గ్యాస్ సిలిండర్లు ఉచితం, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం తదితర అనేక పథకాలు అందుతాయని బీసీ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మూలే రామేశ్వరరెడ్డి, నంద్యాల రామేశ్వరరెడ్డి, పులి ప్రకాశ్‌రెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, కోరుమానుపల్లె ఓబయ్య, విజయ్, నరసింహారెడ్డి, అబ్దులాపురం వెంకటరామిరెడ్డి, భూపాల్, ఈశ్వరరెడ్డి, ఉలువల నరసింహుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

25 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

బనగానపల్లె: బనగానపల్లె మండలం కటికవానికుంట గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయినిపేటకు చెందిన 15 కుటుంబాలు బుధవారం టీడీపీలో చేరాయి. వీరికి బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో బీసీ జనార్దన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రైతులను దగా చేసిన వైసీపీ ప్రభుత్వం : బీసీ ఇందిరమ్మ

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని జొలదరాసి వద్ద కుందూ నదిపై మినీ రిజర్వాయర్‌ను నిర్మిస్తామని సీఎం జగన్ ఈ ప్రాంత రైతులకు నమ్మకద్రోహం చేశారని టీడీపీ మహిళా నాయకురాలు బీసీ ఇందిరమ్మ విమర్శించారు. బుధవారం మండలంలో కలుగొట్ల, జొలదరాసి, రేవనూరు గ్రామాల్లో బీసీ ఇందిరమ్మ ఇంటింటి ప్రచారం చేశారు. సైకో సీఎం జగన్ పాలనలో దేశానికి అన్నంపెట్టే అన్నదాతలను నయవంచన చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పెద్ద సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కుందూనదిపై రిజర్వాయర్ కడుతామని ఓట్లు దండుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఐదేళ్లయినా పనులు మొదలు పెట్టకుండా రైతాంగాన్ని మోసం చేశారన్నారు. గతంలో ఎస్సార్బీసీ నీటిని కుందూనదికి పారించిన ఘనత టీడీపీదే అన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బలిజ సంక్షేమానికి కృషి: బలిజ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తామని బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. బుధవారం కోవెలకుంట్ల పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో జనసేన పార్టీ కో ఆర్డినేటర్ పత్తి సురేష్‌బాబు, బలిజ సంఘం నాయకులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసందర్భంగా బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో కాపులు, బలిజలు, ఇతర ఉపకులాల వారు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. చంద్రబాబు బలిజలకు రిజర్వేషన్లు ఇస్తామంటే సీఎం జగన్ బలిజలకు రిజర్వేషన్లు ఇవ్వమని ఖరాఖండిగా చెప్పారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గాజుల ఈశ్వరయ్య, రమణయ్య, పరంధామయ్య, తిరుపాలయ్య, శ్రీనివాసులు, మిలటరీ శ్రీనివాసులు, వెల్డింగ్ శివ, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, నాగరాజు, బాస్కర్, గోపాల్, బాసు, నారాయణ, గురప్ప, నాగప్రసాద్, కిట్టు షేక్షావలి, బోధనం ఓబులేసు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

ఇంటి వద్దకే రూ.4 వేల పింఛన్ : బీసీ క్షీరారెడ్డి

అవుకు: టీడీపీ అధికారంలోకి వస్తే ఇంటి వద్దకే రూ.4వేల పింఛన్ ఇస్తామని బీసీ జనార్దన్‌రెడ్డి కోడలు బీసీ క్షీరారెడ్డి అన్నారు. బుధవారం ప్రజాగళంలో భాగంగా అవుకు మండలం సుంకేసుల గ్రామంలో బీసీ క్షీరారెడ్డి ఇంటింటి ప్రచారం చేసి సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. పింఛన్ రూ. 4వేలు ఏప్రిల్ నెల నుంచే పంపిణీ చేస్తామని, జూలై నెలలో మూడు నెలలకు సంబంధించి రూ.7 వేలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







టీడీపీలో చేరిన వారితో బీసీ జనార్దన్‌రెడ్డి, కలుగొట్లలో ప్రచారం చేస్తున్న బీసీ ఇందిరమ్మ, సుంకేసులలో ప్రచారం చేస్తున్న బీసీ క్షీరారెడ్డి

తాగునీరు ఇవ్వలేని మంత్రికి బుద్ధి చెప్పండి: కోట్ల



టీడీపీలో చేరిన వారితో కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

డోన్, మే 1: డోన్ నియోజకవర్గంలో ప్రజలకు తాగునీరు ఇవ్వలేని మంత్రి బుగ్గనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రేకులకుంట, దేవరబండ, మిద్దెపల్లి గ్రామాల్లో కోట్ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేకులకుంట, దేవరబండ గ్రామాల్లో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు కోట్లకు మొరపెట్టుకున్నారు. ఈసందర్భంగా కోట్ల మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని మంత్రి సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీర్చలేని బుగ్గనకు ఓట్లు అడిగే అర్హత కూడా లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, వలసల రామక్రిష్ణ, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడు, ఓబులాపురం శేషిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, రేగటి అర్జున్ రెడ్డి, దేవరబండ వెంకటనారాయణ, టీఈ లక్ష్మీదేవి, దేవరబండ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, తాడూరు వెంకటరమణయ్య, మిద్దెపల్లి గోవిందు, గోవిందరెడ్డి, భూమానాగన్న, బీజేపీ నాయకులు వడ్డె మహారాజ్ పాల్గొన్నారు.

బుగ్గన అరాచకాలను తరిమికొట్టాలి: కోట్ల సుజాతమ్మ

డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన సాగిస్తున్న అరాచకాలను తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని చిగురుమానుపేటలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో బుగ్గన అరాచకాలతో టీడీపీ నాయకులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేశాడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీఈ కేశన్నగౌడు, ఎస్ఎండీ రఫీ, టీఈ రాఘవేంద్రగౌడు, నూర్‌బాషా పాల్గొన్నారు.

కోట్ల సమక్షంలో టీడీపీలో చేరిక

ప్యాపిలి: డోన్ మండలంలోని కొత్తబురుజు గ్రామాకి చెందిన వైసీపీ వర్గీయులు బుధవారం మండలంలోని చిన్నపూదిళ్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వైసీపీకి చెందిన తలారి మల్లికార్జున, మహేశ్వర, పక్కీర, రంగన్నలతో పాటు 30కుటుంబాలు పార్టీలో చేరాయి. టీడీపీ సీనియర్ నాయకులు తూర్పులింగారెడ్డి, నాగేశ్వరరెడ్డి, సర్పంచు గిరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో వారంతా పార్టీ తీర్థం తీసుకున్నారు.



డోన్‌లో ప్రచారం చేస్తున్న కోట్ల సుజాతమ్మ

'హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలి'



మాట్లాడుతున్న డాక్టర్ బాబన్

డోన్(రూరల్), మే 1: జనాభా ప్రాతిపదికన రావాల్సిన పదవులు, నిధుల కోసం దూదేకుల కులస్థులు ఐకమత్యంతో పోరాడాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ బాబన్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని షాదీఖానాలో నియోజకవర్గ స్థాయి దూదేకుల ఆత్మీయ సమ్మేళనం క్వాలిటీ రెహిమాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కింద దూదేకులను పరిగణిస్తూ ప్రభుత్వం వారి హక్కులను అలక్ష్యం చేస్తున్నదని అన్నారు. దూదేకులను గుర్తించే పార్టీలు, న్యాయం చేసే పార్టీలకు మద్దతు పలకాలని కోరారు. నాయకులు క్వాలిటీ అబ్దుల్లా, దస్తగిరి, జాకీర్, హుశేన్, అక్బర్ పాషా, కాశీం, ఖాజా, షేక్షావలి, ఇబ్రహీం, సిద్దిక్, మాబాషా, జహరుద్దీన్, మౌలాలి పాల్గొన్నారు.

'అప్రమత్తంగా ఉండాలి'

నంద్యాల, మే 1(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అనంతపురం సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్ సూచించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని సెబ్ కార్యాలయాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సెబ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడికి మాతృవియోగం

రుద్రవరం, మే 1: మండలంలోని పెద్దకంబలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎర్రంప్రతాప్‌రెడ్డి మాతృవియోగం కలిగింది. రామలింగమ్మ (85) అనారోగ్యంతో మృతి చెందారు. టీడీపీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి గ్రామానికి చేరుకుని రామలింగమ్మ మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే



బనగానపల్లెలో ప్రచారం చేస్తున్న లక్ష్మీనరసింహ యాదవ్

బనగానపల్లె, మే 1: ప్రత్యేక హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బాలపుల్లయ్య యాదవ్‌తో కలసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ ధ్యేయమన్నారు. మైనింగ్ పరిశ్రమలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

డోన్(రూరల్), మే 1: సర్పంచ్ నిధులను దారి మళ్లించి ఇబ్బందులపాలేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సర్పంచులు, గ్రామీణ ప్రజలు ఎన్నికల్లో గద్దె దింపాలని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డోన్ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్‌ను కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులపై అబద్ధపు ప్రకటనలు చేశారని, వాటిని సవాల్ చేస్తూ మంత్రి బుగ్గనను డోన్ పాతబస్టాండులోని గాంధీ విగ్రహం వద్ద చర్చకు ఆహ్వానిస్తూ ఆయన వినతి పెట్టుకున్నారు. అయితే ఈ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున అనుమతి ఇవ్వడానికి పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ నిరాకరించారు. అనంతరం పట్టణ పోలీస్‌స్టేషన్ వెలుపల ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల సంతకం లేకుండా పంచాయతీల తీర్మానం లేకుండా నిధులను మళ్లించిందని ఆరోపించారు.

సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు

కొలిమిగుండ్ల రూరల్, మే 1: ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులైనా సి-విజిల్ యాప్ ద్వారా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని నంద్యాల జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ హిమాన్షు శంకర్ త్రివేది పేర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్ల మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పేట్నికోట, గొర్విమానుపల్లె, అంకిరెడ్డిపల్లె, చింతలాయపల్లె తదితర గ్రామాల్లో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈసందర్భంగా సి-విజిల్ యాప్ వినియోగించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట కొలిమిగుండ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మేనిఫెస్టోకు ప్రజల నుంచి స్పందన: అఖిలప్రియ





నల్లగట్లలో ప్రచారం చేస్తున్న అఖిలప్రియ, ఇరిగెల రాంపుల్లారెడ్డి, శిరివెళ్లలో మాట్లాడుతున్న అఖిలప్రియ

నంద్యాల, మే 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ప్రధాన పార్టీలు విడుదల చేసే మ్యానిఫెస్టోపై ప్రజలు ఆసక్తి చూపటం సహజమని, ఈ తరుణంలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల అధినేతలు కలిసి విడుదల చేసిన మ్యానిఫెస్టో చూసిన ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఆళ్లగడ్డ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆమె స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. టీడీపీ చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే రంజాన్, సంక్రాంతి, క్రిస్‌మస్ కానుకలను ఇవ్వడంతో పాటు దుల్హన్ పథకానికి ఈ సారి రూ.లక్ష అందజేస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వలంటీర్లుగా నియమితులైన ఉన్నత విద్యావంతులకు నెలకు రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచి జీతాలు పెంచుతారన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన భూ హక్కు చట్టాన్ని అధికారంలోకి రాగానే రద్దు చేస్తామన్నారు.

'రాక్షస పాలనకు అంతం పలకాలి': వైసీపీ రాక్షస పాలనకు అంతనం పలకాలని మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నల్లగట్ల గ్రామ టీడీపీ నాయకులు బొమ్మిరెడ్డి, గురప్పయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మహిళల ఆర్థిక స్వావలంబనకు టీడీపీ కృషి

శిరివెళ్ల: రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం టీడీపీ ఎనలేని కృషి చేస్తోందని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. మండల కేంద్రమైన శిరివెళ్లలోని 93, 95, 97, 98 బూత్‌ల పరిధిలో, వెంకటేశ్వరాపురం గ్రామంలో మహిళలతో ఆత్మీయ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. అఖిలప్రియ మాట్లాడుతూ టీడీపీ.. బీజేపీతో పెట్టుకుందని, ప్రజలు వేసే ఓట్లు బీజేపీకి వెళ్తాయని వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ముస్లింలు గమనించాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు వారి అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చినత తర్వాత ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మూడు పరిశ్రమలను స్థాపించి వాటి ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు ప్రజా సంక్షేమం పట్టడం లేదన్నారు. అనంతరం ప్రజాగళంలో భాగంగా వెంకటాపురం, వీరారెడ్డిపల్లె గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. నియోజకవర్గ అబ్జర్వర్ ఉమ్మి సలీం, శ్రీకాంత్‌రెడ్డి, మురళి, ఖాజా హుసేన్, సూరా రామ, ఫిదా హుసేన్, బీఎండీ రఫి, అబూబకర్ సిద్ధిఖ్, వెంకటసుబ్బయ్య, ఖండె శ్యాంసుందర్‌లాల్, ఖండె ఆనంద్ గురూజీ, కరీం, జిక్రియా, షఫీవుల్లా, సాదక్, సూరా రాజు, లింగన్న గౌడ్, మద్దిలేటి, తానీషా, పీపీ లింగమయ్య పాల్గొన్నారు.

వైసీపీకి గుణపాఠం తప్పదు

రుద్రవరం: వైసీపీకి గుణపాఠం తప్పదని ఆళ్లగడ్డ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. బుధవారం రాత్రి చిలకలూరు గ్రామంలో ప్రజాగళం యాత్రలో పాల్గొన్నారు. ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో మాబుసేన్, పార్థసారథిరెడ్డి తదితరులు ఉన్నారు.

టీడీపీలో చేరిక: ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయని టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, టీడీపీ నాయకుడు భార్గవ్ రామ్‌నాయుడు అన్నారు. బుధవారం డి.కొట్కాల గ్రామానికి చెందిన రాముడు, నరేష్‌కుమార్‌రెడ్డి, శివశంకర్, వెంకటరామయ్యతో పాటు 30 కుటుంబాలు అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరాయి. అలాగే నక్కలదిన్నె గ్రామానికి చెందిన సుబ్బయ్య, దస్తగిరి, గురప్పతో పాటు పది కుటుంబాలు భార్గవ్‌రామనాయుడు సమక్షంలో టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో భూమిరెడ్డి కృష్ణారెడ్డి, సర్వారెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో భూమా అఖిలప్రియ